# బ్రతుకాట

రాచపూటి రమేష్

(గత సంచిక తరువాయి)

దూరంగా మామిడిచెట్ల నడుమ రెల్లు గడ్డిలో కప్పబడిన ఒక దాబాలాంటిది వుంది. నా  ఉనికి పట్టించుకోకుండా సుధీర్, కృపాకరరెడ్డి అటువైపు వేగంగా నడవసాగారు. వారి ననుసరిస్తూ మరో పదిమంది భజనపరుల బృందం అటువైపు బయల్దేరింది.

నాకు చాలా విసుగ్గా ఉంది. ఎరక్కపోయి వచ్చానీ పార్టీకి. ఆత్మీయంగా పలకరించే నాధుడెవరూ లేరిక్కడ, ముందే అనుకున్నట్లు సాయంత్రం ఏడింటింది బస్సులో తిరుపతికి బయలుదేరి పోయివుంటే బావుండేది. చెప్పాపెట్టకుండా వెళ్లిపోతే ఎలా ఉంటుందని రెండు క్షణాలు ఆలోచించాను. కూతవేటు దూరంలోనే ఉంది మెయిన్ రోడ్, టైమింకా ఎనిమిది ముప్పావే. గంటన్నర ప్రయాణంలో స్టేషన్‌కు చేరుకోవచ్చు అనిపించింది కానీ సుధీర్‌కు చెప్పకుండా వెళ్లడం ఏం బావుంటుంది? పై పెచ్చు నా లగేజి కూడా సుధీర్ కారులేనే ఉంది.

గత్యంతరం లేనట్లు ఫీలై నేనూ దాబా వైపు మెల్లగా నడిచాను. తత్తిమా ప్రాంతానికి భిన్నంగా అక్కడ దీపాలు డిమ్‌గా వెలుగుతున్నాయి. "గాజుగ్లాసులు గలగలలు, ఓ పెనర్లతో కార్కులు పగిలిన చప్పుళ్లు" వినిపిస్తున్నాయి. యూనిఫాంలోని నలుగురు సర్వర్లు లిక్కర్ కేబినెట్‌లోంచి గ్లాసుల్లోకి బీరు, విస్కీలను నింపుతున్నారు.

'హలో, కృష్ణమూర్తి, కమాన్ హావే స్వంగ్‌యార్" సుధీర్ ఆ సరికే కార్యక్రమంలో ఉన్నాడు  నాకు చిర్రెత్తుకొచ్చింది.

"సారీ, నా కలవాటు లేదు. ఫ్రీగా నేను వెంటనే స్టేషన్‌కు బయలుదేరాలి" ఘాటును భరిస్తూ చెప్పాను.

"పైడిరాజు ఫీలవుతాడు. బైది బై నీరు పైడి రాజుగారిని పరిచయం లేదు కదూ. లిక్కర్ కింగ్! వారి లేటెస్ట్ బ్రాండ్ నెలరోజుల్లో లక్షకేసులు అమ్ముడైన సందర్భంగా ఈ వింగ్‌ను స్పాన్సర్ చేస్తున్నారు.

మే గాడ్ బ్లెస్ హిమ్ విత్ మోర్ హెల్త్ అండ్ వెల్త్" అంటున్నాడు సుధీర్ జోగుతూ సుధీర్.

నేనూ పైడిరాజు  అనబడే వ్యక్తివంక చూశాను. సిల్కు జబ్బా, లాల్చీ, మెళ్లో పులిగోరు లాకెట్, ఐదువేళ్లకు ఉంగరాలు, ఒక చేతిలో గ్లాసు, మరో చేతిలో వెలుగుతున్న సిగరెట్.

"మన వారు ట్రిబుల్ ఎక్స్‌బ్రాండ్ అంటే ఏ డిటర్జెంట్ బిళ్లో అనుకునేట్లు ఉన్నాడు" అన్నాడు పైడిరాజు నవ్వుతూ.

నాకు రక్తం సలసలా మరిగింది.  బెల్టుషాపులపేరుతో పచ్చని పల్లెవాడల్లో చౌకబారు మద్యంతో చిచ్చు పెట్టి, ఎన్నో గొంతులు కోసి, కాపురాలు కూల్చి సంపాదించిన డబ్బుతో మిద్దెలు కట్టచ్చు, అన్ని వేళ్లకూ ఉంగరాలు తొడగొచ్చు. వీలైతే ఒళ్లంతా బంగారు తొడుగు వేసుకోవచ్చు. కానీ ఆ సారా బాధితుల గతి...

"అసలు మా మోనార్క్ ప్రొడక్షన్స్ లేటెస్ట్ వెంచర్ గురించి మీకో రహస్యం చెప్పాలి గురూ" గొంతు తగ్గించి చెప్తున్నాడు కృపాకరరెడ్డి, అప్పటికే నాలుగో రౌండ్లో ఉన్నాడు. మత్తుబాగా తలకెక్కి ఉన్నట్లు ఉంది. పైడిరాజు సుధీర్, ధ్యాన్‌చంద్, మరో ఇద్దరు ఆ సక్తిగా ముందుకు వంగారు.

"ఈ సీరియల్‌ని' ఫేమిలీ రీయూనియన్' అనే ఇంగ్లీష్ సీరియల్‌నించి మక్కీకి మక్కీగా లాగేశాం, కాపీ రైట్ లేకుండా డెల్టా ఛానెల్ నించి" అంటున్నాడు.



కథా నిలయం

"మరి మన మూర్తిగారి లాంటెవరైనా చూసి డేల్టా ఛానెల్‌కి కంప్లైట్ చేస్తే" అడిగాడు ధ్యాన్‌చంద్ సంగారుగా.

"మా వాడు తెలుగు ఛానెళ్లే చూడడు. ఇక ఇంగ్లీషు వేం చూస్తాడు. బ్రూక్ షీల్ట్స్‌కి, బోడెరర్‌కి తేడా తెలీదు" అంటున్నాడు సుధీర్. అందరూ గొల్లున నవ్వారు.

నాకు విచక్షణా జ్ఞానం నశిస్తోంది. "అమాయక ప్రజల బలహీనతలను ఆసరాగా చేసుకుని ఫామిలీ సెంటిమెంటు గుప్పించి, ఏళ్ల తరబడి జీడిపాకంలా సాగే సీరియళ్లను తీసి, డ్రగ్ అడిక్ట్స్‌లా సీరియల్ అడిక్ట్స్‌గా ప్రజలను మార్చి తమ పబ్బం గడుపుకొనే" కృపాకరరెడ్డి లాంటి వారిని ఏమి చేసినా పాపం లేదు. విజ్ఞానానికి, వినోదానికి బదులు విషాన్ని ప్రజల్లో ఇంజక్ట్ చేసే కుర్రకారులు వీరు.

"సుధీర్, నేను వెళ్తున్నాను" సుధీర్ జవాబు కోసం ఎదురు చూడకుండా మౌనంగా వెనుదిరిగాను.

> "నాకు రక్తం సలసలా మరిగింది. బెల్టుషాపుల పేరుతో పచ్చని పల్లెవాడల్లో చౌకబారు మద్యంతో చిచ్చు పెట్టి, ఎన్నో గొంతులు కోసి, కాపురాలు కూల్చి సంపాదించిన డబ్బుతో మిద్దెలు కట్టచ్చు, అన్ని వేళ్లకూ ఉంగరాలు తొడగొచ్చు. వీలైతే ఒళ్లంతా బంగారు తొడుగు వేసుకోవచ్చు. కానీ ఆ సారా బాధితుల గతి..."

ఇంతలో వినిపించిందా ఆర్తనాదం. చెవులు చిల్లుపడే కేక, అందరం కేక వినిపించిన వైపు పరిగెత్తాం అప్రయత్నంగా.

రెల్లుగడ్డి మధ్య తన్నుకుంటూ పడివున్నాడు పైడిరాజు. అతని నోటినుంచి నురగ వేగంగా వస్తోంది. గడ్డిలోపలికి జరజరా పాకుతోంది నాగుపాము.

బాత్రూంకి వెళ్లడానికి దాబా నుంచి బయటకు వచ్చేడేమో పాముకాటుకి గురయ్యాడు పైడిరాజు. ఎవ్వరికీ కాళ్లు, చేతులు ఆడడం లేదు పై పెచ్చు చాలామంది బాగా మత్తెక్కివున్నారు. ఊపిరి పీల్చుకోలేక ఆయాస పడుతూ వాంతి చేసుకున్నాడు పైడిరాజు.



"జరగండి, అతినికి గాలి తగలన్వింది" అని జనాలను దూరంగా నెట్టాను. జేబులోంచి హాండ్ కర్చీఫ్ తీసి గాటు పడిన ప్రదేశానికి కొంత పై భాగంలో బిగించి కట్టాను. పాము కోరల గుర్తులు రెండు, పళ్ల గుర్తులు రెండూ ఉన్నాయి. విషపూరితమైన పాము కాటు గుర్తు అది.

"విషాన్ని నోటితో లాగేయ్యండి" ముందుకుతున్నాడొక బట్లరీ. అతణ్ని ఆపి ఐస్‌తో నిండిన ఫ్లాస్క్‌ను తెమ్మన్నాను." కారులోని నా బేగ్‌ను తెప్పించు సుధీర్" చెప్పాను. నా గొంతులోని కాఠిన్యానికి ఉలిక్కిపడి సుధీర్ కారు తాళాలిచ్చి బాగ్ తెమ్మని ఒక సర్వర్‌ను పురమాయించాడు.

జన సమర్థానికి దూరంగా ఉండడంతో అక్కడ జరిగే సంఘటన ఎవరికీ తెలియడంలేదు. దూరంగా పార్టీ తాలుకు కోలాహలం వినిపిస్తోంది. ముందు పైడిరాజు షాక్‌కు గురి కాకుండా చూసుకోవాలి.

"మన నోటిలో పుండ్లు గానీ, గాయాలుగానీ ఉంటే, విషయం నోటితో లాగడం మనకూ, గాయపడిన వ్యక్తికీ ప్రమాదం" సర్వర్ అందించిన బేగ్ అందుకుంటూ చెప్పాను." పల్లెల్లో పాముల మధ్య సహజీవనం చేసే వాళ్లం. అవసరమౌతోందని ఇదెప్పుడూ బేగ్‌లోనే ఉంచుకుంటాను" 'సక్షన్ కప్'ను బేగ్‌లోంచి తీస్తూ చెప్పాను. గాటు పడిన చోట అప్పుడే కొంచెం వాచి ఉంది. సక్షన్ కప్‌తో విషాన్ని బయటకు లాగాను. పసుపు పచ్చటి ద్రవం రక్తంతో కలిసి బయటకు వచ్చింది. ఆ సరికే ఒక చాకును వెలుగుతున్న స్టౌ నిప్పులో కాల్పించి, గాయం వద్ద పావు ఇంచి లోతులో అడ్డంగా ఒక గాటు పెట్టాను. అప్పటికి ఐస్ ఫ్లాస్క్‌ను ఫ్రీజరునించి తీసి తెచ్చాడు బట్లర్.

సుధీర్, ధ్యాన్‌చంద్, కృపాకర్‌రెడ్డి మరో పదిమంది ఆదుర్దాగా చూస్తున్నారు. సుధీర్ స్వల్పంగా కంపించడం తెలుస్తూనే ఉంది. బేగ్ లోంచి ఒక ఉతికినిన టవల్ తీసి, దాంట్లో ఐస్ ముక్కల్ని నింపి, గాటుపడిన కాలు భాగంలో కట్టాను.

"ఐస్ రక్తాన్ని అరికట్టుంది. నొప్పిని తగ్గించి విషం శరీరంలోకి త్వరగా పాకుండా చేస్తుంది. ఆర్టరీలకు రక్తపు సరఫరా ఉన్న ఫర్వాలేదు, విషం వెయిన్స్‌కి పోకూడదు. త్వరగా ఇతణ్ని ధగ్గర్లోని హాస్పిటల్‌కి తీసికెళ్లి యాంటీలెనిన్ ఇంక్షన్ ఇప్పించండి" బేగ్ జిప్ వేస్తూ చెప్పాను.

కృపాకరరెడ్డి, ధాన్యచంద్ ప్రభృతులు చేష్టలుడిగి నిలబడిపోయారు.

"బతుకటం ఎప్పుడూఒకేలా ఉండదు. ఎంత సేపు జంబోజెట్‌లూ, రోల్స్ రాయస్‌లలో విహారమే కాదు, కాలువల వెంబడి, పొలంగట్ల మీద నడవడం కూడా నేర్చుకోవాలి. అన్నదాతల్ని చిన్న చూపుచూడడం మానుకోండి" నా వైపు ఆశ్చర్యంగా చూస్తున్న వాళ్లతో అని అక్కణ్నుచి కదిలాను వేగంగా.

"యూనిర్సిటీలో రేంక్ స్టూడెంటు. 'ఇమ్యానైజ్ చేయబడిన గుర్రాల నుంచి తీసే యాంటివెనిన్ తయారు చేయడం కొత్త పద్ధతుల గురించే అతని రిసెర్చ్ టాపిక్ "రిసేర్చ్ కంప్లీట్ చేసి ఉండి, నాతో బాటు ఇంటర్వ్యూకు అతను కూడా వచ్చుంటే నాకీ ఉద్యోగం దక్కేది కాదు. సుధీర్ ఏదో చెబుతున్నాడు. ఆ సరికి హడావిడిగా అక్కడకు చేరుకున్న సుమోలో పైడిరాజును నలుగురు కలిసి ఎక్కించారు.

బేగ్ భుజానికి తగిలించుకొని నేను గోల్డెన్ రిసార్ట్స్ బయటకు వచ్చాను. పైడిరాజును ఎక్కించిన సుమో దుమ్ము రేపుకుంటూ నన్ను దాటి వెళ్లిపోయింది.

ఆకాశంలో తారలతో సయ్యాట లాడుతున్నట్లు చంద్రుడు కాంతివంతగా ప్రకాశిస్తున్నాడు. "గృహమే కదా స్వర్గసీమ..." అని సన్నగా పాడుకుంటూ నేను మెయిన్ రోడ్డు వైపు వేగంగా నడిచాను. కాంపౌండ్ వాల్ మీది నుంచి నాలుగు కాగితం పూలు నాపై జారిపడ్డాయి.

*(కథారచయిత ఫోన్-9866727042)*